# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 189 | హైదరాబాద్ | శనివారం 17-01-2026 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

ట్రంప్ వార్నింగ్‌తో వెనక్కి తగ్గిన ఇరాన్: 800 మంది ఉరిశిక్షలపై స్టే!

### కాకినాడలో 'ఏఎమ్ గ్రీన్'

## రూ.83 వేల కోట్ల పెట్టుబడి..

- కాకినాడలో ఏఎమ్ గ్రీన్ భారీ ప్రాజెక్ట్
- 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా టెర్మినల్
- 8,000కు పైగా ఉద్యోగ అవకాశాలు
- జర్మనీ, సింగపూర్, జపాన్‌లకు గ్రీన్ ఎనర్జీ ఎగుమతి
- ప్రపంచ గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీకి కీలక స్థానం


11లో


### స్టార్టప్ ఇండియాకు పదేళ్లు..

## దేశ యువతపై ప్రధాని ప్రశంసలు

- 'స్టార్టప్ ఇండియా' మిషన్‌కు పదేళ్లు పూర్తి
- దేశ యువత నిజమైన సమస్యలను పరిష్కరిస్తోందన్న మోదీ
- పదేళ్లలో 500 నుంచి 2 లక్షలకు పైగా చేరిన స్టార్టప్‌లు
- 125కు పైగా యూనికార్న్‌లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- స్టార్టప్‌లలో మహిళల భాగస్వామ్యం పెరిగిందన్న ప్రధాని

11లో




11లో

### ఇజ్రాయెల్‌లో భారతీయులకు హై అలర్ట్'

అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరిక

- ములుగు జిల్లాను తొలగిస్తారనే ప్రచారాన్ని విశ్వసించవద్దన్న మంత్రి
- పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని విమర్శ
- జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

### బంగ్లాదేశ్‌లో హిందువుపై

## మరో దాడి.. ఇంటికి నిప్పు

- సిల్హెట్ జిల్లాలోని గోవైన్‌ఘాట్‌లో ఉపాధ్యాయుడి ఇంటికి నిప్పు
- మరో హిందూ కుటుంబంపై దాడి జరిగిందని స్థానిక మీడియా వెల్లడి
- భయాందోళనకు గురైన సమీపంలోని మైనారిటీ కుటుంబాలు


11లో

## మోదీని అందుకే కలుస్తున్నా


11లో

- రాష్ట్ర అభివృద్ధి కోసమే మోదీని కలుస్తున్నానన్న రేవంత్ రెడ్డి
- బాసరలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడి
- ప్రజలు అండగా ఉంటే రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తానన్న సీఎం


11లో

### ఐక్యరాజ్య సమితిలో మరోసారి

## కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన పాకిస్థాన్

- పాకిస్థాన్ అంతర్జాతీయ వేదికలను దుర్వినియోగం చేస్తోందన్న భారత్
- జమ్ము కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ సూచనలు అవసరం లేదన్న భారత్
- అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడం సరికాదని హితవు

### 'ఏపీ ఫస్ట్'... తిరుపతిలో

## అతి పెద్ద రీసెర్చ్ సెంటర్

- తిరుపతిలో 'ఏపీ ఫస్ట్' పేరుతో భారీ పరిశోధన కేంద్రం
- ఐఐటీ-ఐఐఎస్ఈఆర్ భాగస్వామ్యంతో ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్
- భవిష్యత్ టెక్నాలజీ రంగాల్లో యువతకు నైపుణ్యం అందించడమే లక్ష్యం
- రాష్ట్రంలో డ్రోన్ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశం
- వ్యవసాయం, వైద్యంలో డ్రోన్ల వినియోగం పెంచాలని సూచన

11లో






## ‘పెద్ది’ To ‘ప్యారడైజ్’.. ఈ ఏడాది నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చే కొత్త చిత్రాలివే!

వరుస చిత్రాలతో ఓటీటీ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతోంది నెట్‌ఫ్లిక్స్. ఒకప్పుడు కేవలం ఇంటర్నేషనల్ కంటెంట్‌పై దృష్టి పెట్టిన ఈ ఓటీటీ జెయింట్.. ఇప్పుడు రీజనల్ మూవీస్‌ను అందుబాటులోకి తెస్తోంది. మరీ ముఖ్యంగా చిత్రీకరణ దశలో ఉండగానే ఓటీటీ డీల్‌ను పూర్తి చేసుకుంటోంది. అలా 2026లో నెట్‌ఫ్లిక్స్ వేదికగా అలరించబోతున్న తెలుగు చిత్రాల వివరాలను తాజాగా పంచుకుంది. ప్రస్తుతం ఈ సినిమాలన్నీ చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఇవి థియేటర్‌లో విడుదలైన తర్వాత చేసుకున్న ఒప్పందం ప్రకారం స్ట్రీమింగ్‌కు వస్తాయి.

### ‘ఉస్తాద్‌భగత్ సింగ్’ To ‘పెద్ది’




ఇప్పటికే తమిళ చిత్రాల జాబితాలను ప్రకటించగా, తాజాగా తెలుగులో రూపొందుతున్న క్రేజీ చిత్రాలను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుందనే చెప్పాలి. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రం ‘ఉస్తాద్‌భగత్ సింగ్’. హరీశ్ శంకర్ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ఓటీటీ రైట్స్ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. అలాగే రామ్‌చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న ‘పెద్ది’, నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల రూపొందిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ ‘ది ప్యారడైజ్’ .. వెంకటేశ్‌త్రివిక్రమ్‌ల ‘ఆదర్శ కుటుంబం: హౌస్ నెం.47 ’ చిత్రాలు ఈ జాబితాలో ఉన్నాయి.




ఇక పవన్ సాదినేని దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ ‘ఆకాశంలో ఒక తార’ చేస్తున్నారు. ఇది కూడా నెట్‌ఫ్లిక్స్‌లోనే రానుంది. ఇటీవల ప్రేక్షకులను అలరించిన రోషన్ ‘ఛాంపియన్’, విశ్వక్‌సేన్‌కె.వి.అనుదీప్‌ల కామెడీ ఎంటర్‌టైనర్ ‘ఫంకీ’.. మానస శర్మ దర్శకత్వంలో వస్తున్న ‘రాకాస’.. అభిలాష్‌రెడ్డి రూపొందిస్తున్న శర్వానంద్ ‘బైకర్’.. ఫహద్‌ఫాజిల్ ‘డోంట్ ట్రబుల్ ది ట్రబుల్’.. కీర్తన్ నందగౌడ ‘418’.. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో విజయ్‌దేవరకొండ ‘వీడీ14’.. చిత్రాలు నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగుతో పాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్‌కు రానున్నాయి.

## ఓటీటీలోకి ‘తేరే ఇష్క్ మే’.. ధనుష్ రొమాంటిక్ డ్రామా స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



ధనుష్, కృతిసనన్ జంటగా నటించిన ‘తేరే ఇష్క్ మే’ ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ రొమాంటిక్ డ్రామా మూవీ ‘నెట్‌ఫ్లిక్స్’లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 2025 నవంబరులో బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా బాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. గతంలో వచ్చిన హిట్ మూవీ ‘రాంఝనా’కు సీక్వెల్‌గా దర్శకుడు ఆనంద్ ఎల్.రాయ్ దీన్ని తెరకెక్కించారు.

# సినిమా




## ఫస్ట్ లుక్ రిలీజ్

2015లో మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా పరిచయమైన సాయి పల్లవి 2017లో వచ్చిన 'ఫిదా'తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ప్రస్తుతం భారీ బడ్జెట్‌తో రానున్న 'రామాయణ'లో సీతగా కనిపించనున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు తెలుగు, మలయాళం, తమిళ సినిమాల్లో నటించి ప్రత్యేక అభిమానులను సొంతం చేసుకున్న సాయిపల్లవి ఇప్పుడు బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఆమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ తో కలిసి 'ఏక్ దిన్'లో నటిస్తుంది. సునీల్‌పాండే తెరకెక్కిస్తున్న ఈ లవ్ స్టోరీ వేసవి కానుకగా వచ్చే మే 1న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో సంక్రాంతి సందర్భంగా ఈ మూవీ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అయితే ఆ పోస్టర్ 2016లో వచ్చిన థాయ్ రొమాంటిక్ డ్రామా 'వన్ డే'ను పోలి ఉందని.. మూవీని కాపీ చేశారంటూ కొందరు నెటిజన్లు విమర్శిస్తున్నారు. పేరు దగ్గర నుంచి ఫస్ట్‌లుక్ పోస్టర్ వరకూ అన్నీ ఒకేలా ఉన్నాయంటూ సోషల్ మీ డి యా లో పోస్టులు పెడుతున్నారు. దీనిపై నిర్మాణ సంస్థ స్పందించాల్సి ఉంది.

## నల్ల చీరలో నభా



నటి నభా నటేష్ తాజాగా సంప్రదాయ చేనేత లుక్‌తో ఆకట్టుకున్నారు. సంక్రాంతి సందర్భంగా ఆమె ధరించిన హ్యాండ్‌లూమ్ కాటన్ బ్లెండ్ చీర సింప్లిసిటీకి ఎలిగెన్స్‌ను జోడించింది. ఖాదీ కాటన్‌గా పేర్కొనే ఈ చీర భారతదేశపు చేనేత సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోంది. నలుపు రంగు ప్రధానంగా ఉండగా.. బంగారు బోర్డర్ కలిగిన నలుపు రంగు చీరకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. తేలికపాటి కాటన్ ఫ్యాబ్రిక్ కారణంగా రోజంతా సౌకర్యంగా ఉండేలా ఈ చీర డిజైన్ చేశారు. మినిమల్ మేకప్, సింపుల్ ఆభరణాలతో నభా నటేష్ చేనేత పనితనాన్ని మరింత హైలైట్ చేశారు. సంప్రదాయ వస్త్రాలను ఆధునిక శైలిలో ఎలా మేళవించవచ్చో ఆమె లుక్ మరోసారి నిరూపించింది. చేనేత వారసత్వాన్ని గౌరవిస్తూ, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ నభా నటేష్ అభిమానులను ఇలా ఆకట్టుకుంది.



## ఎన్టీఆర్ డ్రాగన్‌లో బాలీవుడ్ స్టార్



యంగ్‌టైగర్ జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో ఓ భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ రానున్న సంగతి తెలిసిందే. ‘డ్రాగన్’గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమాను (ఎన్టీఆర్ 31) ప్రకటించిన నాటినుంచి అభిమానులు దీని అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న ఈ చిత్రం మాత్రం కొంచెం నెమ్మదిగానే కొనసాగుతుంది. అయితే ఈ మూవీ కాస్టింగ్ ప్రకారం అధికారికంగా ఇతర నటీనటులు డీటెయిల్స్ బయటకి రాలేదు. బాలీవుడ్ స్టార్ నటుడు అనిల్‌కపూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు వాటిని కన్‌ఫామ్‌చేస్తూ అనిల్‌కపూర్ ఇన్‌స్టాలో స్టోరీ పెట్టాడు. డ్రాగన్ పోస్టర్‌ను పంచుకున్న ఆయన ‘ఒక సినిమా వచ్చేసింది మరో రెండు లైనప్‌లో ఉన్నాయి’ అని పేర్కొన్నాడు. ఇక ఎన్టీఆర్ సరసన ఇందులో రుక్మిణీ వసంత్ నటిస్తుంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో తారక్ మునుపెన్నడూ చేయని మాస్ పాత్రలో.. విభిన్నమైన లుక్‌తో కనిపించనున్నాడు.

## ఓటీటీలోకి శివరాజ్‌కుమార్ ‘45’.. స్ట్రీమింగ్ ఎక్కడంటే!




కన్నడ నటులు శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ‘45’. అర్జున్ జన్యా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 25న కన్నడలో రిలీజై ఆదరణను సొంతం చేసుకుంది. జనవరి 1న తెలుగు ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ‘జీ5’ వేదికగా జనవరి 23 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు సంస్థ తెలిపింది. కథేంటంటే..: వినయ్ (రాజ్ బి శెట్టి) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ప్రశాంతంగా మధ్యతరగతి జీవితాన్ని గడుపుతుంటాడు. ఒకరోజు అనుకోకుండా వినయ్ బైక్ తగిలి రోజీ అనే కుక్క చనిపోతుంది. అయితే, ఆ కుక్క రాయప్ప (ఉపేంద్ర) అనే డాన్‌కు చెందినది. రాయప్ప దాన్ని తన తల్లిలా చూసుకుంటూ ఉంటాడు. తన కుక్క చావుకు కారణమైన వినయ్‌ను 45 రోజుల్లో చంపేయాలని నిర్ణయించుకుంటాడు. దీంతో వినయ్ జీవితం మొత్తం తారుమారు అవుతుంది. ఆ సమయంలో తన స్నేహితురాలు సాయంతో వినయ్ శివ (శివరాజ్ కుమార్)ను కలుస్తాడు. ఈ శివ ఎవరు? వినయ్ జీవితంలో శివ ఎలాంటి మార్పులు తెచ్చాడు? అతడికి సాయం ఎందుకు చేస్తాడు? రాయప్ప వినయ్‌ను చంపేశాడా, లేదా? అనేది కథ.

# ఇంటి అందాన్ని పెంచే పూలమొక్కలు... నీడ, నీరు పెద్దగా అవసరం లేదు..!

మొక్కలు పెంచాలంటే చాలా ఓపిక కావాలని అందరూ అనుకుంటారు. అందుకే చాలా మంది అవకాశం ఉన్నా మొక్కలు నాటరు. అయితే చాలా తక్కువ సంరక్షణ అవసరమయ్యే మొక్కలు కొన్ని ఉన్నాయి. ఇవి సూర్యరశ్మిలో కూడా వృద్ధి చెందుతాయి. అంతేకాదు వేసవిలో కూడా అద్భుతంగా పెరుగుతాయి. అవి చాలా నీడలో మరియు తేమతో కూడిన వాతావరణంలో వికసించవు.. అలాంటి మొక్కలు ఏవో ఇప్పుడు మనం తెలుసుకుందాం.




బంతి పువ్వు, పొద్దుతిరుగుడు, చామంతులు, మల్లెలు, పెటునియాలు గులాబీ




# అందం కోసం.. వారానికోసారి!



రోజూ అందం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం ఉండకపోవచ్చు. కానీ వారానికి ఒక్కసారైనా ఈ విషయాలపై కొంత సమయం కేటాయించాలం టున్నారు నిపుణులు.

* వారానికి ఒక్కసారైనా హెర్బల్ నూనెలతో శరీరానికి మర్దన చేసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.
* తీరిక దొరికినప్పుడల్లా ముఖంలో పేరుకున్న మృతకణాలను తొలగించుకునేందుకు స్క్రబ్ చేసుకుంటాం. అలానే వారానికోసారైనా శరీరం మొత్తానికి అంటే.. వీపు, మెడ, కాళ్లకు కూడా స్క్రబ్ అవసరం. డీప్ క్లెన్సింగ్ మిల్క్‌ని అందుకోసం ఉపయోగించచ్చు. పాలు, పంచదార వంటి.. సహజసిద్ధమైన పదార్థాలనూ వాడచ్చు.
* చర్మంపై మృతకణాలు పోయి నిగారింపు రావాలంటే కనీసం అప్పుడప్పుడు ముఖానికి ఫేషియల్ అవసరం. అలాగని పార్లర్‌కే వెళ్లాలని లేదు. ఇంట్లో పండ్ల గుజ్జుతో కూడా ప్యాక్‌లు వేసుకోవచ్చు. తద్వారా ట్యాన్ పోయి ముఖం తాజాగా కనిపిస్తుంది.

# సపోటా పండ్లు ఎందుకు తినాలో తెలుసా?

**సపోటా పండ్లు. ఈ పండ్లలో విటమిన్ ఎ, బి, సి పుష్కలంగా ఉన్నాయి. అలాగే సపోటా జ్యూస్‌లో కాపర్, నియాసిన్, ఐరన్, క్యాల్షియం, ఫాస్పరస్‌లు అధికంగా ఉన్నాయి. సపోటా రసం తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.**

సపోటాలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గ్యాస్ట్రిక్, కడుపులో సమస్యలను నివారిస్తుంది.

సపోటా జ్యూస్ ఎఫెక్టివ్ జ్యూస్, ఇది నాడీ వ్యవస్థను రిలాక్స్ చేస్తుంది, స్ట్రెస్ తగ్గిస్తుంది.

సపోటా జ్యూస్‌లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మార్చుతుంది. గర్భిణీలకు శక్తినిస్తుంది.

సపోటా జ్యూస్‌లో విటమిన్ సి వుండటం వల్ల అది వ్యాధినిరోధకత పెంచడంలో సహాయపడు తుంది.

సపోటా జ్యూస్ తాగడం వల్ల వైరల్, బ్యాక్టీరియల్, ఇంటర్నల్ ఆర్గాన్ సిస్టమ్‌లో ప్యారాసిస్టిక్ ఎఫెక్ట్స్‌ను తొలగిస్తుంది. జ్యూస్‌లో ఉండే విటమిన్ ఎ లంగ్స్, సర్వికల్ క్యాన్సర్ నివారించడంలో సహాయపడుతుంది.

సపోటా జ్యూస్‌లో ఫ్రక్టోజ్ సుక్రోజ్‌లు అధికంగా ఉన్నాయి. ఇవి ఎనర్జీని అందిస్తాయి.

సపోటా జ్యూస్ తాగడం వల్ల బ్లడ్ సర్క్యులేషన్ మెరుగుపడుతుంది.



